WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-6-2025





## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

07

# ఖమ్మంకు అనుదీప్.. హైదరాబాద్‌కు ఖాన్

## ఐఏఎస్ మార్పు... ఖమ్మంలో కొత్త శకం!

- ముజమ్మిల్ వీడ్కోలు... అనుదీప్ అడుగులతో ఆశల దారి!
- ప్రజల మిత్రుడు వెళ్తాడు... యువశక్తి వస్తుంది!
- ఖమ్మానికి టాపర్ కలెక్టర్ - అభివృద్ధికి నూతన వెన్నుదన్ను!
- పాలనలో పాత పుట ముగిసింది... కొత్త చరిత్రకు నాంది!

ఖమ్మం, మహా

రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా కీలక పరిణామాలకు వేదికగా మారింది. మానవతా పరిమళం నిండిన పాలనతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ముజమ్మిల్ ఖాన్ స్థానంలో, దేశవ్యాప్తంగా యూపీఎస్సీ టాపర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనుదీప్ దురిశెట్టి కొత్తగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఒకరు సేవా శ్రద్ధతో ప్రజలతో మమేకమయ్యారు. మరొకరు ప్రతిభా వికాసంతో దేశానికి మార్గదర్శకుడయ్యారు. ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఈ రెండు వ్యక్తిత్వాల కలయికే అభివృద్ధికి సంకేతంగా మారనుంది.



ముజామిల్ ఖాన్



అనుదీప్

09



## తెలంగాణ అభివృద్ధికి కేంద్ర పథకాలే ఆధారం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**

- కేంద్ర మోదీ పథకాలతో లక్షల మందికి లబ్ధి
- పది పథకాలతో రాష్ట్రంలో బీజేపీ ముద్ర
- ’టీఆర్ఎస్-కాంగ్రెస్‌లకు అభివృద్ధిపై మాట్లాడే హక్కు లేదు
- మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబన్న

04



## పాఠశాలల్లో మెరుగైన విద్య

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

- పాఠశాల ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- పాఠశాలకు ఆకర్షణీయమైన బొమ్మలతో వాల్ పెయింట్ వేయించాలి

05

FOLLOW: @ANNTELUGU
13-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కూసుమంచిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




**కూసుమంచి, జూన్ 12, మహా:** కూసుమంచి రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు, వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారం తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి – సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిదంగా డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి – బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి – పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. శ్రీమతి పి ఎస్ ఎమ్ ఫణిశ్రీ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పంట మార్పిడిని పాటించండి – సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రసిదులను భద్రపరచండి– కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు సంఘము నాయకులు నల్లమల వెంకటేశ్వర్ రావు సేంద్రియ విధానం లో సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి అపర్ణ మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో పాలేరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు( ఏ. డి. ఎ) సరిత రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని, సేంద్రియ కార్బనం పెరిగే విధంగా యాజమాన్య పద్ధతులు పాటించలి అని మరియు విత్తనాలు కొనే టప్పుడు పాటించ వలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీ భాస్కర్ రావు గారు మేలైన విత్తనాల ఎంపిక మరియు ఏ సమయం లో విత్తాలి అను అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో భారతీయ వరి పరిశోదనా సంస్థ, హైదరాబాద్ నుండి విచ్చేసిన డా. పద్మావతి గారు వరి లో చీడ పీడల యాజమాన్యం గురించి వివరించారు. అంతేకాకుండా కేవీకే గడ్డిపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ నరేష్ గారు వరి లో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతు ల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు శ్రీ శరత్ గారు, శ్రీమతి వాణి గారు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి సౌమ్య, కుమారి ప్రియాంక, రవికుమార్,రవీందర్, సాయిరాం, నవీన్, సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నారు.

## నిరుపేద కు అంత్యక్రియలు చేసిన గౌతమ్ బుద్ధ యూత్

**దమ్మపేట ,జూన్ 12 మహా :** అనారోగ్యంతో మృతి చెందిన రాజిని పోలమ్మ మృతదేహానికి గురువారం గౌతమ్ బుద్ధ యూత్ ఆద్వర్యంలో ఉచితంగా అంత్యక్రియలు చేశారు. యూత్ సబ్యులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రాజిని పోలమ్మ (63) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. కుటుంబ సబ్యుల ఆర్ధిక స్థోమత సరిగ్గా లేక ఆరోగ్యం పై తగిన జాగ్రత్తలు పాటించకపోవడంతో మృత్యువాత కు గురైంది. ఈ విషయాన్ని మండలపల్లికి చెందిన గౌతమ్ బుద్ధ యూత్ వారికి తెలియ జేయగా అంబులెన్స్ ఏర్పాటు చేసి మృత దేహాన్ని తరలించారు. అక్కడి నుండి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో



లాంచనప్రాయంగా అంత్యక్రియలు చేశారు. మానవసేవయే మాధవ సేవగా భావించే గౌతమ్ బుద్ధ యూత్ ఇటువంటి సేవా కార్యక్రమాలు అనేకం మండలంలో చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సాటి బంధువులు కూడా ఇటువంటి సమయంలో సహకరించని నేపథ్యంలో ,సంబంధం లేని యువకులు ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు. కార్యక్రమంలో యూత్ సబ్యులు షేక్ అజీమ్ ,పాలడుగుల అబ్బులు ,రొయ్యలకుమార్ , షేక్ జాన్ బాషా ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న కూసుమంచి తాసిల్దార్ రవికుమార్



**కూసుమంచి, జూన్ 12, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని బైపాస్ సమీపంలో రోడ్డుప్రమాదం జరగ్గా అటు వైపుగా వెళ్తున్న కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడ్ని చూసి తక్షణమే కారు ఆపి గాయపడిన వ్యక్తిని తన స్వంత కారులో ఎక్కించుకుని కూసుమంచి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళి వైద్య సేవలందించారు. అయితే తహసీల్దార్ సేవలకు ప్రశంసలు అందుకుంటున్నారు.

## భూ భారతితో శాశ్వత పరిష్కారం



**దమ్మపేట ,జూన్ 12 మహా :** భూ భారతి చట్టం ద్వారా ఏళ్ళ తరబడి పెండింగులో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని ,గ్రామ స్థాయి లోనే డిజిటల్ వ్యవస్థ పనిచేస్తుం దని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలం లోని రంగువారిగూడెం పంచాయతీ లో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో క్రొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం నిరుపేద రైతులకు మేలు కలగజేస్తుందని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతివారు నేరుగా రెవిన్యూ అధికారులను కలిసి సమస్యకు పరిష్కారం పొందవచ్చని అన్నారు. ఉచిత న్యాయ సలహాలు కోసం ప్రత్యేక విభాగాన్ని రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేస్తారని ,అధైర్య పడొద్దని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ భగవాన్ రెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలు ,యసై సాయికిషోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రోసిడింగ్ తీసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించాలి: ఎంపీడీవో



**కూసుమంచి, జూన్ 12, మహా:** ప్రభుత్వం మంజూ రు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు, ప్రొసిడింగ్ తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కూసుమంచి ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి కోరారు. కూసుమంచి మండలం ధర్మతండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పంచాయితీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రారంభ దశ నుండి చివరి దశ వరకు సంబంధించిన సాంకేతిక వివరాలు, కొలతలు, పేమెంట్ యొక్క వివరములకు సంబంధించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది.

## విద్యుత్ ఉద్యోగులకు ఫెన్షన్ సౌకర్యం కల్పించాలి



**దమ్మపేట ,జూన్ 12 మహా:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో పాటుగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఫెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జెఏసి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ కు భద్రాద్రి జిల్లా విద్యుత్ ఉద్యోగుల కార్యాచరణ సంఘం సబ్యులు వినతి పత్రాన్ని గురువారం అందించారు. అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

FOLLOW: @ANNTELUGU
13-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మహా:** ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ వద్ద ఉన్న డాడీ లంబాడ స్మశాన వాటికను అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వరదల నుండి రక్షణ కోసం నిర్మించే కరకట్ట డిజైన్ లో ఎటువంటి మార్పులు, తగ్గించడం అవసరం లేదని అన్నారు. సర్వే నెంబర్ 156, 167 లో ఉన్న 30 గుంటల పట్టా భూమిలో ప్రస్తుతం స్మశాన వాటిక ఉందని, కరకట్ట నిర్మాణంలో శ్మశాన వాటిక భూమి కొంత మేరకు కోల్పోతున్నందున, క్రొత్తగా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో శ్మశాన వాటిక ఏర్పాటు చేసి అక్కడ రోడ్డు, కాంపౌండ్ వాల్, ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి వారం రోజులలో అనుకూలమైన స్థలం ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ఎంపీడివో కుమార్ సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు భూక్యా సాలమ్మ అనారోగ్యంతో మృతి



**నేలకొండపల్లి, జూన్ 12 మహా:** మండలంలోని మంగాపురం తండా గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు, గిరిజన సంఘం జిల్లా నేత భూక్య కృష్ణ మాతృమూర్తి పార్టీ సీనియర్ నాయకురాలు భూక్య సాలమ్మ(85) గురువారం మరణించారు. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాలమ్మ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె మృతి పార్టీ అభివృద్ధికి తీరని లోటన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ మండల నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, శివరాజు, కూరపాటి ప్రసాద్ మందడి కోదండ రామారావు, గుత్తా లక్ష్మీ నరసయ్య, కృష్ణ, డి నాగేశ్వరరావు, మజీద్, చెరువు నరసింహారావు, ఉన్నం బ్రహ్మయ్య, నాగు బండి శ్రీనివాస్, భూక్య సీతా నాయక్, తేజావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామచంద్ర , భూక్య చిన్న గోబ్రియ, తేజవత్ గిరిబాబు,సాలమ్మ మనుమడు మాజీ గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగంకు సరిపడ ఎరువులు సిద్ధం



**నేలకొండపల్లి, జూన్ 12 మహా:** జిల్లా లోని రైతాంగం కు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి. పుల్లయ్య పేర్కొన్నారు. మండలం లోని రామచంద్రాపురం, పైనంపల్లి, నాచేపల్లి, అప్పలనరసింహాపురం లో సొసైటీలను, మంగాపురంతండా లో ఎరువుల దుకాణం ను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ న్ను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు...జిల్లాలోని రైతులకు జూన్ మాసం కు సంబంధించిన ఎరువులు 25 వేల మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎరువుల విక్రయాలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కుత్రిమ కోరత సృష్టించినా...అధిక ధరలకు విక్రయించిన డీలర్ల పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా లోని పత్తి రైతులు ప్రస్తుతం విత్తనాలు నాటటం సరైన సమయం కాదని అన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 6.10 లక్షల ఎకరాలు సాగు లక్ష్యం ఖరారు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఫెర్టిలైజర్స్ డీలర్ ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పొంగులేటి ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, జూన్ 12 మహా:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను స్థానిక నాయకులు అందించారు. మండలం లోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు.. మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు,మాజీ సర్పంచ్లు పెంటమళ్ల పుల్లమ్మ, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, బొందయ్య. కొమ్మినేని పుష్పావతి, మేకల వెంకటేశ్వర్లు, పాకనాటి కన్నారెడ్డి, వడ్లమూడి నర్సయ్య ,కొమ్మినేని విజయ్బాబు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించండి

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ కి అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాడం అందించారు ఈ సందర్భంగా. అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు. బుర్ర వెంకన్న మాట్లాడుతూ... ఈ సంవత్సరం రాష్ట్రంలో ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, పాత రుణాలు మాఫీ చేయాలని, రైతు భరోసా. కవులు రైతులకు. పోడు భూములకు. కూడా. వెంటనే చెల్లించాలని, రబి సీజన్ నాటి పెండింగ్ సన్న ధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలని, స్వామి నాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలు నిర్మించాలని, ఎం. ఎస్ .పి. కి చట్టబద్ధత కల్పించాలని, సమగ్ర పంటల బీమా వెంటనే ప్రతిపాదించి అమలు చేయాలని, నకిలి విత్తనాలను అరికట్టాలని, సాగులో ఉన్న పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, అఖిలభారత ఐక్య రైతు సంఘం,( %ూా×బఎం% ) టేకులపల్లి మండల కార్యదర్శి.బి. పంతులు మండల నాయకులు.బి.లింగ. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. డివిజన్ నాయకులు. జరుపుల సుందర్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు. ఏనుటి నాగయ్య. తదితరులు పాల్గొన్నారు



## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్



**మధిర, మహా:** మధిర మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు వానాకాలం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ ,దరఖాస్తు ఫారం , తెలుపబడిన పత్రాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) కి సమర్పించాలి. ఈ నెల 5 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులు. గతంలో రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్ర పథకాలే ఆధారం

## కేంద్ర మోదీ పథకాలతో లక్షల మందికి లబ్ధి



**ఖమ్మం, మహా :** గత పదకొండు సంవత్సరాలలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పోషించిన పాత్ర అపూర్వమని, రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ప్రతి ఘట్టానికీ కేంద్ర పథకాలే ఆధారం అన్న విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబన్న , ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టంగా పేర్కొన్నారు. గురువారం ఖమ్మం లో మీడియాతో మాట్లాడిన వారు , కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న పథకాలు లక్షలాదిమందికి నేరుగా లబ్ధిని అందించాయని తెలిపారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో స్పష్టమైన అభివృద్ధి కనిపించలేదని విమర్శించారు. పీఎం కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా రాష్ట్రంలోని 31 లక్షల 30 వేల అర్హులైన రైతుల్లో 31 లక్షల 20 వేల మందికి నిధులు బదిలీ చేయబడినట్లు పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 99 శాతం నిధుల బదిలీ విజయవంతంగా జరిగిందన్నారు. ఇదే విధంగా, పీఎం ముద్రా యోజన ద్వారా 2017 నుంచి 2024 వరకు 75 లక్షల రుణ ఖాతాలు మంజూరై, 72 వేల కోట్ల విలువైన రుణాలు మంజూరు చేయబడ్డాయి. ఈ పథకాలు గ్రామీణ యువతలో స్వావలంబనకు బీజం వేశాయని అభిప్రాయపడ్డారు. పీఎం జనధన్ యోజన కింద రాష్ట్రంలో 1.27 కోట్ల లబ్ధిదారులకు రూ.517 కోట్ల నిధులు ఖాతాల్లో ఉన్నాయి. పీఎం స్వనిధి పథకం ద్వారా నాలుగు లక్షల మందికి 1247 కోట్లు మంజూరవగా, ఇందులో 1226 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయని వెల్లడించారు. పట్టణ గిరిజన, అణగారిన వర్గాల వాసులకు, వీధివిక్రేతలకు ఇది ఆశాజ్యోతి లాంటిదని కొనియాడారు. పీఎం ఆవాస్ యోజన (పట్టణం) ద్వారా ఇప్పటివరకు 3.6 లక్షల ఇళ్లకు మంజూరుతోపాటు, 2.4 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమై 2.2 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. దీనికోసం కేంద్రం రూ.6150 కోట్లు మంజూరు చేసి, ఇప్పటివరకు 3800 కోట్లు విడుదల చేసినట్టు వివరించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద 14331 కిలోమీటర్ల రహదారులకు మంజూరుగా 12,800 కిలోమీటర్లకు పైగా ఇప్పటికే నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు. అలాగే 551 వంతెనలలో 383 నిర్మాణం పూర్తయింది. ఈ పథకంపై కేంద్రం రూ.4948 కోట్లను వ్యయం చేసినట్టు తెలిపారు. సమావేశంలో నాయకులు గోంగూర వెంకటేశ్వరరావు, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, గంట్యాల విద్యాసాగర్, ఉప్పల శారద, వాకదాని పుల్లారావు, గుత్తా వెంకటేశ్వర్లు, అత్తి విజయ రెడ్డి, రవి రాథోడ్, తిరుమల పల్లి విజయరాజు, కోటమర్తి సుదర్శన్, గుగులోతు నాగేశ్వరరావు,భూక్య శ్యాంసుందర్, బోయినపల్లి చంద్రశేఖర్, ఈదుల వీరభద్రం హాజరయ్యారు.

## పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 12 మహా:** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి కె. రవిబాబు సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్య ను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు దుస్తుల పంపిణీ



**నేలకొండపల్లి, జూన్ 12 మహా:** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని భూక్య సీతా నాయక్ సూచించారు మండలం లోని మంగాపురం తండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో విద్య ను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య సీతా నాయక్, గోబ్రియా, తేజావత్ కోటేశ్వరావు, ధీరావత్ బాలాజీ, గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దలు, నాయకులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్ అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల అధిక ఫీజుల దోపిడీ ని అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 2025 విద్యా సంస్థల ప్రారంభం అయిన సందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారు, డ్రస్సు, బుక్స్, నొట్ బుక్స్, బెల్టు, టై, ఇంకా అనేక పేరు లలో విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి ఫీజు లు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు ప్రైవేటు స్కూల్ ను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా నడిపిస్తున్న స్కూల్ పరిమిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేకుండా ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గాయత్రీ హెూమం



**ఖమ్మం సిటీ, మహా:** శ్రీ సరస్వతి విద్యాపీఠం అనుబంధంగా ఉన్న శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నూతన విద్యా సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని, గాయత్రీ హెూమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఈ వార్షిక సంవత్సరం విద్యా సంవత్సర ఆరంభానికి సంకేతంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది . ఈ కార్యక్రమంలో విభాగ్ అధ్యక్షులు శ్రీ దేవకి వాసుదేవరావు వారి సతీమణి శ్రీమతి దేవకి రూపావతి ( పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ) హెూమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైనవారు పదవీ విరమణ పొందిన ప్రభుత్వ హెడ్ మాస్టర్ శ్రీ రామ్ మోహన్ , ప్రాంత శిక్షనిక్ ప్రముఖ్ శ్రీ నల్లాను చక్రవర్తుల కృష్ణమాచార్యులు వారి సతీమణి శ్రీమతి శేష కుమారి , విభాగ్ ఉపాధ్యక్షులు శ్రీ వేమవరపు సుబ్బారావు , విభాగ్ కార్యదర్శి శ్రీ కారవాది శ్రీనివాసరావు , శ్రీమతి సురేఖ , శ్రీ చంద్ర శేఖర్ , శ్రీ అందే బాబు , ప్రధానాచార్యులు శ్రీ సంతోష గౌతమ్ . ఈ కార్యక్రమానికి పాఠాలు భోదించే ఆచార్యులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేశారు . గాయత్రీ హెూమం జ్ఞానానికీ , వివేకానికీ సంకేతంగా నిలిచింది .

## ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి

**ఖమ్మం, మహా:** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్దిసేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

## కలెక్టర్ ఆదేశాలతో గుత్తి కొయ్యల గ్రామంలో చేతిపంపు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం చింతోని చెల్క గ్రామపంచాయతీ వజ్జోని గూడెం గ్రామం తాలూకా గుత్తి కొయ్యల గ్రామం సర్వన్ బోడులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల అనుసారం జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో బోర్ వేయించి చేతి పంపు ఏర్పాటు చేయించారు గుత్తి కోయలు గ్రామమైన సర్వాన్ బోడు గ్రామంలో గుత్తి కోయలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను సాకారం చేసి వారి దాహార్తి తీర్చినటువంటి కలెక్టర్ గారికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఎంలు, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (మహా):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ ప్రారంభమైనందున విద్యార్థినీ విద్యార్థులు సెలవులు ముగించుకొని అందరూ పాఠశాలలకు చేరుకునేలా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల, ప్రీ మెట్రిక్ పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలల్లోని హాస్టల్ గదులు డార్మెట్రీ, డైనింగ్ హాల్, బాత్రూమ్స్, వంటగది, వసతి గృహాలలోని పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ముగించుకొని విద్యార్థినిలు అందరూ వారి వారి పాఠశాలలకు వచ్చే విధంగా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి తల్లిదండ్రులకు తెలియజేసి సోమవారం నాటికి 100% పిల్లలందరూ వారి ఇన్స్టిట్యూషన్ లో ఉండాలని, పిల్లలు రాగానే వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు అంగన్ వాడీ స్కూల్‌లో హరితహారం



**కూసుమంచి, జూన్ 12, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని అంగన్ వాడీ స్కూల్ లో గురువారం హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాలు పునః ప్రారంభం సంధర్భంగా "అమ్మ మాట..అంగన్ వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, అంగన్ వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరితా, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ మాట్లాడుతూ చిన్నారుల చదువులకు, అక్షరాభ్యాసం చేసే అంగన్ వాడీ కేంద్రం దేవాలయంతో సమానమని అన్నారు. ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలకు అనేక మౌళిక వసతులను కల్పిస్తుందని, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీచర్లు చొరవ చూపుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నర్సరీ దశలో అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.

## బాల కార్మికులను గుర్తించి వారి మంచి భవిష్యత్తు కోసం పాఠశాలల్లో చేర్పించండి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (మహా):** బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులు గా ఎవరూ మిగిలిపోకూడదని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని ప్రదేశంలో ఉండవద్దని బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.బడిబాట కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు తల్లిదండ్రులు అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం డి షార్ఫోద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి హరి కుమారి, డిసిపియు యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాలల్లో మెరుగైన విద్య

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పాఠశాల ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- పాఠశాలకు ఆకర్షణీయమైన బొమ్మలతో వాల్ పెయింట్ వేయించాలి
- రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, మహా:** ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు పిల్లలు సాయంత్రం పూట కొంత సమయం చదువుకోవాలని, కొంత సమయం ఆడుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. బాల్యంలో చదువు, ఆటలు, ఆరోగ్యం చాలా కీలకమని అన్నారు. ఇంటి భోజనంతో మంచి ఆరోగ్యం వస్తుందని, బయటి ఫుడ్ తినవద్దని అన్నారు. పిల్లలు తమ లక్ష్యాలను ఒక పుస్తకంలో రాసుకొని ప్రతి రోజూ గుర్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులు అనంతరం సంతోషంగా పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించుకోవడం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ప్రతి వర్గానికి చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నామని, పాఠశాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి పిల్లవాడిలో మంచి టాలెంట్ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పకడ్బందీగా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో ఏఐ టూల్స్ వినియోగించుకొని నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గతంలో వైరా మండలం నారపనేనిపల్లిలో ఒకే విద్యార్థిని ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, అక్కడ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఉపాధ్యాయులు చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, సమన్వయం చేసుకుంటూ పక్కాగా విద్యార్థులకు బోధన అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గది, పిల్లల రూంను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాల క్రింద అంగన్వాడీ పని చేయాలని, పిల్లలకు ఆట వస్తువులతో చిన్న, చిన్న పాఠాలు సిలబస్ ప్రకారం బోధించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని, పిల్లలకు రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి. పురంధర్, రఘునాథపాలెం మండల తహసిల్దారు ఎస్. శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి వై. రాంబాబు, ఐసిడిఎస్. సూపర్వైజర్ జి. వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్ జి. విజయ కుమారి, అంగన్వాడి హెల్పర్ బి. శ్రావణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక నిర్మూలన అందరి సామాజిక బాధ్యత

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (మహా):** ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి ఏడాది జూన్ 12న జరుపుకుంటారని, పటిష్టమైన సామాజిక రక్షణ అంతస్తులను స్థాపించడానికి, బాల కార్మికుల నుండి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. గురువారం పెద్ద బజార్ కొత్తగూడెం లో హమాలి కార్మికులతో జరిగిన న్యాయ అవగాహనా కార్యక్రమంలో ఆయన అన్నారు. పేదరికం వలన చాలామంది బాల లు బాల కార్మికుల మారుతున్నారని న్యాయ మూర్తి తెలిపారు. ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులు పేదరికంతో దినసరి కూలీలుగా మారుతున్నారని తెలిపారు.







# కంపు కొడుతుంది సారూ..!

## తొలి రోజు పాఠశాలలో అపరిశుభ్రత... మీ పిల్లలు ఉంటే ఇలానే ఉంచుతారా..

**నేలకొండపల్లి, జూన్ 12 మహా:** ఒక పక్క విద్యార్థులు ప్రవేట్ పాఠశాల బాట పడుతుంటే...ఎలాగైన ప్రభుత్వ బడులను బ్రతికించుకోవాలని...వివిధ పథకాలతో ప్రచారం చేస్తున్న పాఠశాలల ఉపాధ్యాయులు...కానీ ఇక్కడి ఉపాధ్యాయుల తీరు తో వచ్చిన విద్యార్థులను వెంట తీసుకుని వెళు_న్నారు..కనీసం తొలి రోజు పాఠశాల ను బాగు చేసుకోవటం రాకపోవటంతో తల్లిదండ్రులు నిలదీశారు...జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కోన్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం జిల్లా పరిషత్' .పాఠశాల గురువారం ప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయుల తీరు పై తల్లిదండ్రులు మండిపడ్డారు. పాఠశాల పరిశుభ్రత పూర్తిగా మాయమైంది. మరుగుదొడ్లు, టాయిలెట్స్ కంపు కొడుతున్నాయి. ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంది. విద్యార్థులకు ఇవ్వాల్సిన ప్లేట్స్ మరుగుదొడ్డి వద్ద పడేశారు. గ్రామానికి చెందిన నేలకొండపల్లి సోసైటీ డైరెక్టర్ తీగ రమణయ్య తో పాటు మరి కొంత మంది వారి పిల్లలను బడిలో చేర్పించేందుకు వెళ్లారు. కానీ అక్కడ పారిశుద్ధ్యం ను చూసి ఖంగుతిన్నారు. మీ పిల్లలు పాఠశాలలో ఉంటే ఇలానే ఉంచుతారా అని నిలదీశారు. టాయిలెట్స్ వైపు చూడకుండానే దుర్గంధం వెదజల్లుతుంది. ముక్కు మూసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుల తీరు పైజిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేరెంట్స్ తీగ రమణయ్య తెలిపారు. ఈ విషయం పై స్థానిక ప్రధానోపాధ్యాయుడు ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయి

**కామేపల్లి మండలం:** రుక్కి తండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు బానోత్ మైనా, లకావత్ సరోజ జాటోత్ సరోజ ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం నాడు పండుగ వాతావరణం లో జరిగింది. భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ తో పాటు మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని పూజా కార్యక్రమం అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన లోటు బడ్జెట్ తో ఉన్నప్పటికీ వారు ఇచ్చిన పథకాలనుకూడ కొనసాగించడంతోపాటు , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేయటం చాలా గొప్ప విషయమని, పథకాల అమలు కొద్దిగా లేటు అవుతుందేమో కానీ, తప్పకుండా పూర్తిస్థాయిలో మంజూరు అవుతాయని, 2023 డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించామో, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేస్తూ ఉంటే దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు.



## అమ్మ మాట - అంగన్వాడీ బాట ప్రారంభం

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలోని జలగం నగర్ అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ గురువారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సామూహిక అక్షరబ్యాసం కార్యక్రమంలో 20 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. చిన్నారులకు యూనిఫాంలు, పలకలు, బలపములు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ఆటపాటలతో సరదా పాఠశాల వాతావరణం కల్పిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి, వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం వాగోడ్డు తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేస్తున్న బానోతు లక్ష్మ నాయక్ తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఆదర్శంగా నిలుస్తున్నారు కూలి నాలి చేసుకునే మధ్యతరగతి తల్లిదండ్రులు అప్పులు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్న రోజుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తనకు కుమార్తె కుమారుడు ను టేకులపల్లి హై స్కూల్ లో జాయిన్ చేసి చదివిస్తున్న తరుణం ఉపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్ కి పలువురు అభినందనలు తెలిపారు.



## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**మధిర, మహా:** బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం.. గురువారం మధిర కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్, మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్ ప్రశాంతి మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అని, వారిని విద్యా రంగంలో అభివృద్ధి చేయడం ద్వారా సమాజంలో గౌరవం తీసుకురావాలని, బాలల హక్కుల గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర కార్మిక అధికారి కె చందర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు,సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరి జనార్ధనరావు, దిరిశల జగన్ మోహనరావు,జే రమేష్ ,ఎన్ రవి,టి వెంకటరావు, ఎస్ సునీత , కోర్ట్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**కూసుమంచి, జూన్ 12 మహా:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందని, పాఠశాల బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్, పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని జీళ్ళచెరువు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో విద్య ను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, నాయకులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## విమాన ప్రమాదంపై నామ తీవ్ర విచారం

**ఖమ్మం సిటీ, మహా:** గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ వద్ద గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టేకాఫ్ సమయంలో విమానాశ్రయానికి సమీపాన ఉన్న మెడికల్ కాలేజీ భవనం పైన అది కూలడంతో పలువురు ప్రయాణీకులు, మెడికల్ విద్యార్థులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని నామ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి...!



తిరుమలాయపాలెం,మహా: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్దిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, మహా: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నగరంలో జరుగు తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, వరద నీటి కాల్వ, రోడ్డు వెడల్పు పనులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వరద కాలువ వైడనింగ్ పనులు సి.ఆర్.జి. టవర్స్ దగ్గర పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లకారం చెరువు, అల్లీపురం రోడ్డు గంగమ్మ తల్లి టెంపుల్ వద్ద కూడా కాల్వ పనులను మంత్రి తనిఖీ చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, సంబంధిత అధికారులు, కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్జేసి విద్యార్థి కి రెండు గోల్డ్ మెడల్స



ఖమ్మం సిటీ, మహా: కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ర్యాంకులలో ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థి నీ సాయి వీర సుప్రియ రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈమేరకు గురువారం విద్యార్థి ని అభినందించారు.సదరు విద్యార్థి యూనివర్సిటీ రెండవ ర్యాంక్ సాధించి మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు.దీనిలో భాగంగా జూలై 7 న జరిగే స్నాతకోత్సవం లో గవర్నర్ చేతుల మీదుగా బంగారుపతకాన్ని అందుకోనున్నట్లుతెలిపారు.అలాగేతమ కళాశాల ఇప్పటి వరకు 20 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.అంతేకాకుండా తమ కళాశాల మిగతా కళాశాలలు సాధించలేని బహుళజాతి కంపెనీల లో క్యాంపస్ ప్లేస్ మెంట్ లు సాధించినట్లు తెలిపారు.తమ కళాశాలలో విద్య తోపాటు విద్యార్థి ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.తమ విద్యార్థులు బీకాం తో పాటు బీఎస్సీ నుంచి కూడా యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.ఇది ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, ఇన్చార్జి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఖమ్మం, మహా: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ఖానాపురం ప్రాంతంలో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజల సహకారం వల్ల ఖమ్మం నగరం పరిశుభ్రంగా ఉంటుందని, ఈ సహకారం మరింత కొనసాగించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగరం ప్రజలకు మాత్రమే చెందుతుందని, కలెక్టర్, ఉన్నతాధికారులు, మంత్రులు మారుతూ ఉంటారని, ప్రజలు మాత్రం తరతరాలుగా జీవితకాలం ఇక్కడే నివసించాలి కాబట్టి మనమంతా మన నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. నగరంలో పరిసరాల పరిశుభ్రత, పచ్చని చెట్లు ఉండేలా చూడాలని, వీలైన చోట మొక్కలు నాటడం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు. నగరంలో గుడిసెల్లో ఉంటూ అర్హులైన కటిక నిరు పేదలందరికీ మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. మురికి కాల్వల వెంబడి బతకాల్సిన అవసరం ప్రజలకు లేదని, భూమిలేని నిరు పేదలకు ప్రభుత్వ భూములలో కాలనీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో వైయస్సార్ కాలని వద్ద పట్టాలు ఇస్తే కొంతమంది వెళ్లమని చెప్పారని, నేడు అదే ప్రాంతం అభివృద్ధి చెంది మల్టీప్లెక్స్ లు కూడా వస్తున్నాయని అన్నారు. బైపాస్ రోడ్డు వేసే సమయంలో ఇక్కడ ఎవరు లేరు ఎందుకు అని విమర్శించారని నేడు ఆ రోడ్డు సరిపోవడం లేదని అన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభా ప్రకారం అవసరమైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం పాలకుల బాధ్యతని అన్నారు. డివిజన్ లో ఉన్న ప్రజలు జరుగుతున్న



అభివృద్ధి పనులు సక్రమంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని అన్నారు. ఖమ్మం నగరానికి వచ్చే సంవత్సరం మరో 200 నుంచి 300 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, 5వ డివిజన్ లో గతంలో కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్, డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి ముందు సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షించాలని అన్నారు. సిసి డ్రైన్ ల మీద ర్యాంపు నిర్మాణం చేయవద్దని, ఎటువంటి ఆక్రమణలు జరగవద్దు అని అన్నారు.రాబోయే వర్షా కాలంలో మురుగునీరు పొంగి పొర్లకుండా 30 మంది పారిశుధ్య కార్మికులు, ట్రాక్టర్, జేసిబితో ప్రతి డివిజన్ లో డ్రైయిన్ శుభ్రం చేస్తున్నామని మేయర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, ఆర్డీఓ నరసింహా రావు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇంజనీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాయనం సైద్ధాంతిక అవగాహన అవసరం

కారేపల్లి, మహా: అధ్యాయనం, సైద్ధాంతిక అవగాహన ప్రతి ఒక్కరి అవసరమని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. గురువారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై సీపీఐ(ఎం) తన కార్యకర్తలకు నిత్యం అవగాహన కల్పింస్తుందన్నారు. దానిలో భాగంగా ఈనెల 13వ తేది నుండి 15వ తేది వరకు కామేపల్లి మండలం, కొత్తలింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వైరా డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పార్టీ డివిజన్, మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులలకు వివిధ అంశాలను బోధించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# విత్తనాల పండుగ

కారేపల్లి, మహా: కారేపల్లి మండల ఎర్రబోడులో ఆదివాసీల ఆధ్వర్యంలో గురువారం విత్తనాల పండుగను నిర్వహించారు. మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జా రామారావు ఆధ్వర్యంలో బూర్గుంట కట్ట పై ఉన్న పురాతన కోట మైసమ్మ తల్లి కి ఆదివాసీలు ఈ ఏడాది పాడి పంటలుసంవృద్ధిగా పండాలని కోరుతూ మొక్కులు చెల్లించారు. కోటమైసమ్మ తల్లికి ఎర్ర చేసి నైవేద్యం సమర్పించారు. ప్రతి ఏడాది అమ్మవారికి మొక్కులు చెల్లించిన తర్వాతనే ఆదివాసీలు చేల పనులను ప్రారంభిస్తారని మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జా రామారావు లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పెండికట్ల నాగేశ్వరరావు, పూణేం బాబు, కుర్సం బిక్షం, లక్ష్మయ్య, శ్రీను, వజ్జా శేఖర్, నరేష్, ముత్తయ్య, భధ్రయ్య పాల్గొన్నారు.

08
FOLLOW: @ANNTELUGU
13-6-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# గంజాయి బృందం అరెస్ట్

## మల్కాన్గిరి నుండి ఏలూరు దాకా నెట్‌వర్క్

**భద్రాచలం, మహా:** ఎక్కువ కాలంగా మత్తు పదార్థాల అక్రమ రవాణాకు కేంద్రబిందువుగా మారిన మారుమూల మార్గాల్లో మరోసారి గంజాయి ముఠా పట్టుబడింది. ఖమ్మం ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ టీం చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది. భద్రాచలం పరిధిలోని ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్సై శ్రీహరి రావు నేతృత్వంలోని బృందం, రెండు ద్విచక్రవాహనాల్లో తరలిస్తున్న 4.274 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఆరుగురిలో ముగ్గురు మైనర్లు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వారు ఖమ్మం జిల్లా పాల్వంచకు చెందినవారుగా గుర్తించారు. మిగతా ముగ్గురు నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందినవారు. వీరు %-% పసుపులేటి నాగ కుమార్, వంజరపు శ్రీనివాస్, ఆయనపల్లి అభిషేక్‌లు అని అధికారులు వెల్లడించారు. ప్రాథమిక విచారణలో నిందితులు ఒడిశాలోని మల్కాన్గిరి నుండి గంజాయిని సేకరించి, ఖమ్మం జిల్లా పాల్వంచ మీదుగా ఏపీలోని ఏలూరుకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఇది గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన అంతర్రాష్ట్ర నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నదని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల్లో గంజాయితో పాటు, రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలు, ముగ్గురు నిందితుల వద్ద ఉన్న మూడు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీహరి రావు తెలిపారు. వీరిపై భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం తరలించినట్టు చెప్పారు. ఈ ఆపరేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుళ్లు బాలు, సుధీర్, వెంకటేష్, విజయ్ కుమార్, హరీష్, వీరబాబు లు పాల్గొని కీలక పాత్ర వహించారు. గంజాయి అక్రమ రవాణాపై ఖమ్మం ఎక్సైజ్ శాఖ తీసుకున్న వేగవంతమైన చర్యలు హర్షణీయమైనవిగా స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



## ప్రజలకు అందుబాటులో విద్యుత్ సిబ్బంది

**కారేపల్లి, మహా :** సింగరేణి మండలంలో విద్యుత్ సిబ్బంది సమస్యలపై ఎల్ల వేళ్లా అందుబాటులో ఉంటారని ట్రాన్స్‌కోఏఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని సబ్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ సమస్యలను తెల్పటానికి సిబ్బంది, సబ్ స్టేషన్ సెల్ నెంబర్లను ప్రజలకు అందించటం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలపై కారేపల్లి క్రాస్ రోడ్ సబ్ స్టేషన్ నెం. 8712483564, భాగ్యనగర్ తండా సబ్ స్టేషన్ 8712488561, చీమలపాడు సబ్ స్టేషన్ నెం. 8712483559, ఏఈ లు కారేపల్లి 8712483569, చీమలపాడు ఏఈ 8712483560 సెల్ నెంబర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. కారేపల్లి ఫోర్ మెన్ నెం.8712488562, లైన్ ఇన్‌స్పెక్టర్లు కారేపల్లి 8712483564, సీతారాంపురం 8712488565, చీమలపాడు 8712483566 నెంబర్లలో అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ పైన తెలిపిన కొత్త నెంబర్లకు ఫిర్యాదులు, సమస్యల పరిష్కారంకు సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య సాధ్యం

**కారేపల్లి, మహా:** ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య సాధ్యమని సింగరేణి మండల ప్రత్యేకాధికారి నవీన్‌బాబు, ఎంపీడీవో జీ.,సురేందర్, ఎంఈవో డీ.జయరాజ్ లు అన్నారు. గురువారం 2025%-%26 విద్యాసంవత్సరం ప్రారంభోను కారేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలను మామిడి తోరణాలతో అలకరించారు. బడికి వచ్చిన పిల్లలకు అధికారులు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్బంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాత్ర సమానంగా ఉందన్నారు. తమ పిల్లల ఉన్నతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాఠశాల నిర్వాహణపై సలహాలు ఇవ్వవచ్చు అని తెలిపారు. సర్కార్ బడులలో అన్ని వసతులు, క్వాలీఫైడ్ టీచర్లు ఉన్నారన్నారు. అన్ని ఉచితంగా లభించే సర్కార్ బడులలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కే.రమేష్, శ్యామల, నాగదీప్తి, జాకీర్‌బాబా, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, డొంకెన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధి బీజం మోదీ చేతిలోనే

**సత్తుపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా గత పదకొండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, లక్షలాది మందికి ప్రత్యక్షంగా లబ్ధి చేకూర్చిన ఘనత బీజేపీ పాలనకే చెందుతుందని బీజేపీ జాతీయ నాయకుడు, కర్ణాటక%-%తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లిలో జరిగిన ప్రొఫెషనల్ మీట్‌లో మాట్లాడుతూ, పీఎం కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా రాష్ట్రంలో 31.30 లక్షల మంది అర్హులలో 31.20 లక్షల మందికి నిధులు పంపిణీ అయినట్లు వివరించారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో 99 శాతం నిధుల బదిలీ విజయవంతంగా జరిగిందని చెప్పారు. పీఎం ముద్రా యోజన కింద 75 లక్షల రుణ ఖాతాలు మంజూరై రూ.72 వేల కోట్లకు పైగా రుణాలు లబ్ధిదారులకు అందాయని వివరించారు. గ్రామీణ యువతలో స్వావలంబనకు ఇది బీజం వేశదని అన్నారు. పీఎం జనధన్ యోజన కింద రాష్ట్రవ్యాప్తంగా 1.27 కోట్ల మంది ఖాతాదారులకు రూ.517 కోట్ల నిధులు జమ కాగా, పీఎం స్వనిధి ద్వారా నాలుగు లక్షల మందికి రూ.1247 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీధి విక్రేతలు, పట్టణాల పేదలకు ఇది ఆశాజ్యోతి లాంటిదని పేర్కొన్నారు. పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇప్పటివరకు 3.6 లక్షల ఇళ్లకు మంజూరై, 2.2 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, ఇందుకోసం రూ.6150 కోట్లు మంజూరై రూ.3800 కోట్లు విడుదలైనట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రాష్ట్రంలో 14331 కిలోమీటర్లకు మంజూరై 12800 కిలోమీటర్ల రహదారులు, 383 వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయని వివరించారు. ఈ పథకానికి కేంద్రం రూ.4948 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రాష్ట్రంలో 82.59 లక్షల ఆరోగ్య కార్డులు జారీ అయ్యాయని, కేవలం గత నెలలోనే 6,268 కార్డులు మంజూరైనట్లు తెలిపారు.



## గుండెపోటుతో పోస్టుమాస్టర్ మృతి

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి పోస్టు మాస్టర్, తాత శ్రీనివాసరావు సోదరుడు తాత అచ్చారావు(59) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. తెల్లవారుజామునా చాతిలో నొప్పి వస్తుందని మోటర్ సైకిల్‌పై స్థానిక గ్రామీణ వైద్యుని సంప్రదించాడు. పరిస్థితి విషమిస్తుండటంతో కుటుంబ సభ్యులు అచ్చారావును ఖమ్మం అసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. అచ్చారావు పోస్టు మాస్టర్ తో పాటు గ్రామంలో కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. మృతునికి భార్య భారతి, కుమారుడు ప్రవీణ్, కుమార్తె ప్రవంతి ఉన్నారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు అర్పించారు. నివాళ్లు అర్పించినవారిలో బీఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, ముత్యాల వెంకటప్పారావు తదితరులు ఉన్నారు.



## ఏదులాపురం సొసైటీలో నెరవేరిన బహిరంగ విచారణ

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం రూరల్ మండలం రైతుల ఫిర్యాదులపై స్పందించిన జిల్లా సహకార అధికారి (డీసీవో) గంగాధర్ కీలక చర్యలు చేపట్టారు. సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌పై రైతులు చేసిన పలు ఆరోపణల నేపథ్యంలో, అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు ఉష్ర్శీ, రాంరెడ్డిలను విచారణాధికారులుగా నియమించారు. వారు గురువారం ఏదులాపురం సొసైటీ కార్యాలయంలో ప్రత్యక్షంగా విచారణ నిర్వహించారు. ఈ విచారణలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూశాయి. గ్రామానికి చెందిన రైతులు నేరుగా అధికారుల ఎదుట హాజరై తమ వాంగ్మూలాలను స్వయంగా వెల్లడించారు. "చైర్మన్ మాయమాటలు చెప్పి మా నుండి డబ్బులు వసూలు చేశాడు," అని వారు వాపోయారు. "ఎక్కడ ఇచ్చారు..? ఎవరికి ఇచ్చారు..? ఎంత ఇచ్చారు..?" అనే పాయింట్ ప్రశ్నలకు రైతుల నుంచే ప్రత్యక్షంగా సమాధానాలు రాబట్టిన అధికారులు, ప్రతి వివరాన్ని నిశితంగా నమోదు చేశారు.



## బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్చిన కాంగ్రెస్ నేత


**కారేపల్లి, మహా:** ప్రభుత్వ బడిలో తన బిడ్డను చేర్చిన కాంగ్రెస్ నేత మేదరి వీరప్రతాప్ అందరికి ఆదర్శంగా నిలిచారు. ఆర్థిక స్తోమత ఉన్నా, ప్రభుత్వ బడిలో నైపుణ్యం గల ఉపాధ్యాయుల బోధనలో తీర్చిదిద్దాలని తలంచిన వీర ప్రతాప్ తన కూతురు వీహా ను సింగరేణి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. పాఠశాల విద్యార్థులకు కావల్సిన టై, బెల్టు, ఇతర సౌకర్యాలకు వీర ప్రతాప్ రూ.5వేలు, ప్రముఖ వ్యాపారవేత సురేందర్‌మనియార్ రూ.5 వేలను అధికారులకు అందజేశారు.



FOLLOW: @ANNTELUGU
13-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మంకు అనుదీప్.. హైదరాబాద్‌కు ఖాన్





ఖమ్మం, మహా: రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా కీలక పరిణామాలకు వేదికగా మారింది. మానవతా పరిమళం నిండిన పాలనతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ముజమ్మిల్ ఖాన్ స్థానంలో, దేశవ్యాప్తంగా యూపీఎస్సీ టాపర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనుదీప్ దురిశెట్టి కొత్తగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఒకరు సేవా శ్రద్ధతో ప్రజలతో మమేకమయ్యారు. మరొకరు ప్రతిభా వికాసంతో దేశానికి మార్గదర్శకుడయ్యారు. ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఈ రెండు వ్యక్తిత్వాల కలయికే అభివృద్ధికి సంకేతంగా మారనుంది. 2017 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా పని చేసిన తీరును ఖమ్మం ప్రజలు ఎప్పటికీ మరవలేరు. పల్లెతాడు నుంచి పట్టణ జీవితం దాకా ఆయన వేసిన అడుగుల్లో ప్రజల శబ్దాలు వినిపించేవి. పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి చదవడం, రైతులతో పంటపొలాల్లో నడవడం, ఆసుపత్రుల్లో రోగులతో మాట్లాడటం అన్నింటినీ ఆయన తన కర్తవ్యంగా భావించారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, విపత్తుల సమయంలో స్పందన ప్రతీ అంశంలో ప్రజల పక్షాన నిలబడిన పాలనాధికారి ముజమ్మిల్. ఆయన తాత్కాలికంగా కాక, స్థిరమైన పరిష్కారాల వైపు దృష్టిపెట్టారు. సమయం దొరికినప్పుడల్లా పిల్లలకు గణితం చెప్పే కలెక్టర్‌గా ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతి పని తానూ నేర్చుకున్న నాయకుడిగా ముజమ్మిల్ ఖాన్ చూపిన క్రమశిక్షణ, ప్రజా బాధ్యతను తీసుకునే తీరును అధికారులు, రాజకీయ నాయకులు, సామాన్యులు అంతా ప్రశంసించారు. ఇప్పుడు ఆయన హైదరాబాద్ సివిల్ సప్లై విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టనుండగా, ప్రజలు "పాలనకు మానవతా పరిమళం ఇచ్చిన ముజమ్మిల్ మళ్లీ రమ్మన్నదే మన మనసు" అంటున్నారు. ముజమ్మిల్ ఖాన్ వంటి హృదయపూర్వక పాలనాధికారి తరలిపోవడం ఒక బాధగా నిలుస్తే, అనుదీప్ దురిశెట్టి వంటి నూతన ప్రేరణ కలిగించే అధికారికి కలెక్టర్ బాధ్యతలు దక్కడం ఒక ఆశాజ్యోతి. ఈ బదిలీలు ఒక అధికార రూపాంతరంగా కాక, పాలనలో భావోద్వేగాలూ, ప్రజా సంకల్పాలూ చిలుకుతూ, ఖమ్మం జిల్లాలో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి.

## ఖమ్మం పట్ల ప్రత్యేక శ్రద్ధ .. ప్రభుత్వ సంకేతం.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా బదిలీ నిర్ణయాల్లో ఖమ్మం జిల్లాకు వచ్చిన ప్రాధాన్యత స్పష్టంగా కనిపిస్తోంది. ఒక ప్రఖ్యాత యువ ఐఏఎస్ అధికారి ఖమ్మానికి పంపించడమంటే జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి ఎంత ఉందో తెలిపేది. అనుదీప్ తన బృందంతో కలిసి ముమ్ముందు పురోగమన దిశలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే విధానాలు, యువతలో నూతన ఆశలు నింపే మార్గాలు అన్వేషించనున్నారని చెబుతున్నారు అధికారులు. ఖమ్మం జిల్లా పాలనకు ఇప్పటివరకు ముజమ్మిల్ ఖాన్ రూపంలో ఒక ప్రజానాయకత్వ స్ఫూర్తి వేదికగా మారింది. ఇప్పుడు అనుదీప్ దురిశెట్టి రూపంలో ఒక యువ శక్తి, అభివృద్ధి కాంక్షల స్ఫూర్తి వచ్చి చేరుతోంది. ఇద్దరూ సమాజం పట్ల బాధ్యత కలిగిన, ప్రజల సంక్షేమం పట్ల నిజమైన చిత్తశుద్ధి కలిగిన అధికారులు. ఒకరు చరిత్రగా నిలుస్తారు, మరొకరు కొత్త చరిత్రను రచించేందుకు సిద్ధంగా ఉన్నారు.

## అనుదీప్ దురిశెట్టి ... చైతన్యవంతమైన యువతకు ప్రతిరూపం.

అత్యుత్తమ ప్రతిభతో యూపీఎస్సీ టాపర్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అనుదీప్ దురిశెట్టి ఇప్పుడు ఖమ్మం జిల్లాలో నూతన కలెక్టర్‌గా ప్రవేశిస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో ఇప్పటికే జిల్లాలపై లోతైన అవగాహన కలిగిన ఆయన, ఖమ్మం గ్రామీణ అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల కాళ్ల దాకా తీసుకెళ్లే, వినియోగదారుని దృష్టిలో పెట్టుకుని పాలన సాగించే అనుదీప్ ఇప్పటికే విపత్తు నిర్వహణలో తన నైపుణ్యాన్ని చూపించారు. ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ప్రజలను రక్షించడంలో ఆయన చూపిన కార్యచరణ కేంద్ర స్థాయిలో ప్రశంసలందుకుంది. ఇక ఖమ్మం జిల్లా బాధ్యతలు స్వీకరించనున్న అనుదీప్ ముందు రైతుల సమస్యలు, విద్యా రంగం, గిరిజన సంక్షేమం, పారిశుధ్యం వంటి అనేక కీలక విభాగాల్లో సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం ఉంది. సమాచార సాంకేతికత వినియోగంలో ఆయనకు ఉన్న ప్రవేశం, పారదర్శక పాలనకు బలమైన మార్గం కావచ్చు.

# ప్రజల మిత్రుడు బదిలీ



**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా, ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా సేవలందించిన ముజమ్మిల్ ఖాన్ బదిలీ అయ్యారు. ప్రజల్లో విశేష ఆదరణ సంపాదించుకున్న ఆయన, ఇకపై హైదరాబాద్‌లోని సివిల్ సప్లై విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. పాలనలో కఠినత, ప్రగతిశీల దృక్పథం, మానవతా కోణంతో ప్రజల మధ్య గళించిపోయిన ముజమ్మిల్... తనదైన శైలిలో కలెక్టరేట్‌కు కొత్త నిర్వచనం ఇచ్చిన అధికారి. ముజమ్మిల్ ఖాన్ పాలనా శైలి లో కొంత ప్రత్యేకత ఉంది. భౌతికంగా మాత్రమే కాక, భావోద్వేగాలుగా కూడా ప్రజలకు చేరువైపోయిన కలెక్టర్ ఆయన. జిల్లా గిరిజన ప్రాంతాల నుంచి పట్టణ మధ్యవర్గం వరకు, విద్యార్థుల నుంచి రైతుల దాకా %-% సమస్యలు ఏవైనా వాటిని క్షేత్రస్థాయిలో అర్థం చేసుకొని, ఆమోదయోగ్యమైన పరిష్కారాలను అందించే ప్రయత్నం చేశారు. ఆయన పని విధానంలో 'ఆఫీసులో కూర్చొని ఫైలుల పక్కనే నడిచే పాలకుడు' అనే తత్వం లేదు. ఖమ్మం పల్లెల్లోకి నేరుగా వెళ్లి రైతులతో మట్లాడటం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి చదివించడం, పిల్లలకు స్వయంగా గణితం బోధించడం వంటి సందర్భాలు ముజమ్మిల్ ఖాన్‌ను 'ప్రజల మనిషి'గా నిలబెట్టాయి. లి విద్య, వ్యవసాయంపై దృష్టి: భవిష్యత్ తరాలకు మద్దతుగా విద్యను మార్పు సాధనంగా చూచిన ముజమ్మిల్ ఖాన్, ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు. పాఠశాలలకు నేరుగా వెళ్లి పిల్లల అభ్యాసాలను పర్యవేక్షించడం, వారికి స్వయంగా బోధించడం, విద్యాసంస్థల స్థాయిని మెరుగుపరచడం ఆయన ప్రత్యేకత. విద్యార్థులకు ఉన్నత విద్య లక్ష్యంగా ఉండాలని ప్రోత్సహిస్తూ, తాను చేయగల సాయాన్ని ఇస్తానంటూ శ్రద్ధ చూపారు. రైతుల పట్ల కూడా ఆయనకు ఉన్న మమకారం ప్రత్యేకంగా గుర్తించదగ్గది. వ్యవసాయంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టుల పర్యవేక్షణ, మార్కెటింగ్ సౌకర్యాల మెరుగుదల వంటి అంశాల్లో ఆయన పాత్ర ప్రశంసనీయం.